# వార్తలు

★ మున్నంగిదిన్నె కేసులో శిక్షలు
★ ఊటుకూరు, కనుపర్తిలలో కలెక్టరు
★ బుచ్చిలో హరిజన దినోత్సవం
★ ఆత్మకూరు పంచాయతీ భవనం
★ బస్సులురాని చంద్రశేఖరపురం

### కావలి కబుర్లు

2–5–62 తేది రాత్రి చలంచెర్ల రమణారెడ్డిని; మున్నంగిదిన్నె గ్రామ వాస్తవ్యులు పులిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మలిరెడ్డి సుబ్బారెడ్డి, చలంచర్ల కొండారెడ్డివగైరాలు మొదటి ముద్దాయి కత్తితో అతని కుడిచెవి కోశాడని, రెండవ ముద్దయి అతను కదలకుండా పట్టుకున్నాడని, మూడవ ముద్దయి అతని కుడికాలు నరికాడని; నాల్గవముద్దయి చలంచర్ల వీరారెడ్డి అనువానిని కొట్టాడని మోపబడిన నేరాలను కావలి అడిషనల్ మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ ఎం. రాజశేఖరరెడ్డిగారు విచారించి; మొదటి ముద్దాయికి ఐం.పి.కో. 326 క్రింద ఒక సంవత్సరము, రెండవ ముద్దాయికి 6 మాసాలు, మూడవ ముద్దాయికి ఒక సంవత్సరం జైలుశిక్ష విధిస్తూ; నాల్గవ ముద్దాయిని విడుదల చేస్తూ, తీర్పుచెప్పారు.

పై సంఘటన జరిగిన రోజు రాను కావలి గవర్నమెంటు ఆస్పత్రిలో వున్నట్లు మొదటి ముద్దాయి చేసినవాదాన్ని న్యాయమూర్తి నమ్మలేదు. ఆస్పత్రిడాక్టరు, నర్సు తమ సాక్ష్యంలో మొదటి ముద్దాయి ఆ రాత్రి హాస్పిటల్ నుండి తప్పించుకొనిపోయినట్లు చెప్పారు.

ఈ కేసులో ప్రాసిక్యూషను అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఎ.ఎల్. నరసింహారావు, వారికి సహాయంగా శ్రీ బి. వి. రమణారెడ్డి; ముద్దయిల పక్షంగా శ్రీ వి. అనంతరామయ్య, శ్రీ ఎస్. ఎల్. వి. రమణారెడ్డిగారలు వాదించారు.

* * *

తుమ్మలపెంటలో 2–2–63 తేది ఫారెస్టు రేంజరు శ్రీ బి. వి. కృష్ణయ్య మీద దౌర్జన్యం జరిపాడని ఫారెస్టుగార్డు బాజాబియామీద మోపబడిన నేరాన్ని అడిషనల్ జిల్లా మునిసిఫ్ మేజస్ట్రేటు గారు విచారించి, ముద్దాయికి రూ 25 లు జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు.

ముద్దాయి పక్షంగా శ్రీ బి. వి. రమణారెడ్డి వాదించగా; అ. ప. ప్రా. శ్రీ వి. ఎల్. నరసింహారావుగారు, ఫారెస్టురేంజర్ శ్రీ వి. వి. చౌదరియొక్క సహాయంతో కేసు నడిపారు. —మా. వి.

### ఊటుకూరు ఘనసన్మానం

4 తేది కలెక్టరు శ్రీ రాజగోపాల్ మైకా వెల్ఫేర్‌ఫండ్ హాస్పిటలుకు రాగా, సిబ్బంది పూలమాలలతో ఘనంగా స్వాగతమిచ్చింది. కలెక్టరుగారు మందులు వగైరా హాస్పిటల్ పరిస్థితులను పరిశీలించారు. ఇంతలో మీనాక్షి మందిరం, రమణవిలాస్ వగైరా గనుల కార్మికులు, చుట్టుప్రక్క గ్రామస్థులు, దండివిద్దల తప్పెటలతోసహా అబాలగోపాలం కలెక్టరుగారిని చూచుటకు హాస్పిటల్ చుట్టు తప్పెట్లతో, జైజై నినాదాలతో మూగారు. హాస్పిటల్‌నుండి శ్రీ రాజగోపాల్ వసతిస్థలికి పోతుంటే, దారిలో ఎంతోమంది ప్రజలు పూలమాలలతో వారిని సత్కరించారు.

—తరువాయి 12 వ పేజీలో

# సినీదర్శకుడు శ్రీధర్‌కు– దేవసేనకు

మద్రాసు హోటలుకోర్టులో వున్న 'అబుమ్బరీ' కళ్యాణ మంటపం 27 తేది అర్థరాత్రివేళ మరో ఆకాశంలా విద్యుద్దీపాలతో మెరిసిపోతోంది. ఏమిటా అని ఓక్షణం ఆలోచిస్తే నాకేమిటో వుండో అహ్వానం.

వసే బాగుంది – జోదాం – చూదాం – అని వెళ్ళాను–అహో...ఏమిటిది? మొదట్లోనే ఆశ్చర్యం... పద్మవెముళ్లతో ప్రాచీన శిల్పరీతుల్లో గేటు...తీర్చిన రోడ్లు...పూల



సౌభాగ్యవతి దేవసేన – శ్రీ శ్రీధర్

# దేవతాకళ్యాణం ★ ★ ★

## రెండురాష్ట్రాల వియ్యం: నేత్రోత్సవ దృశ్యం

మొక్కలు – ఏమిటిది? ఎక్కడికొచ్చాను? ఏదేవా మహారాజా భవనంలోకొచ్చానా? కాదు మానవతను, చిన్నతనంలోనే కళాత్మకంగా చిత్రించి మనసులు దూరగొన్న చిన్నవాడు – శ్రీధర్ పెళ్ళిసందడిఇది...

ముహూర్తం 8 గం. నుండి 9గం.లకు. ఆ మాలవుంది కార్లు నంబర్లు చెపుతూ ఒక ఎనౌన్సర్ అఫీసు. మద్రాసు సినీపరిశ్రమ కార్లు అన్నీ అక్కడేవున్నాయ్..., సహాయ దర్శకుడు శేషగోపన్, శ్రీధర్ తమ్ముడు 'రాజీ' నన్ను చూసి రండి! రండి! అన్నారు. కాఫీ తాగుతారా? పిం సిగరెట్టుకావాలా? అదృ తెలుగులో– అన్నారు. వెంటనే ఒక వృద్ధ బంధుసమూహం వచ్చింది. "పిందిరా రాణి! యింకా తెలుగవాళ్లయితో పెళ్ళి కాలేదు, అప్పుడే మొదలుపెట్టారే తెలుగులో మాట్లాడ్డం" అన్నది ఓ కంఠం.

"కానుమామా! మేముమాత్రం తెలుగు వాళ్లంగాక, పరాయివాళ్ళమా? మాతాతలు యిద్దరికంటోతే మాత్రం మాతృ భాషను, దేశాన్ని వదలుకోంటామేంటి?" అంటుండగా–

### 'శారద'

"ముహూర్తం టైం కావస్తోంది. నేనెళ్లి శ్రీధర్‌ను యింటిదగ్గరనుండితీసుకొస్తాను" అని చిత్రాలయ డిస్ట్రిబ్యూషను మేనేజరు నాగభూషణం తుర్రున కార్లో వెళ్ళాడు.

బ్రహ్మాండమైన కళ్యాణ మంటపం. పెద్ద హాలు. కుర్చీలు వేసివున్నాయ్. అవును

—తరువాయి 7 వ పేజీలో



శివాజీగణేశన్ తల్లినుండి దేవసేన–శ్రీధర్ దంపతులు బహుమతులు స్వీకరిస్తున్నారు.

# రాష్ట్రావతరణోత్సవం

నవంబరు 1 తేది వివిధ గ్రామాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అవతరణదినోత్సవము, పంచాయతీరాజ్య దినోత్సవ వార్తలను దిగువ యిస్తున్నాము–

**కామిరెడ్డిపాడు:** మిడిల్ స్కూలులో శ్రీ కొల్లపర కోటి నాగయ్య అధ్యక్షతన జరిగిన సభలో డాక్టరు కె. వీరాచారి, జి. వెంకటయ్య, ఎల్. రామకృష్ణయ్య, జి. ఎల్లయ్య గారలు ఉపన్యసించారు. పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ పెనల శేషయ్యశెట్టి జండా నెగురవేయగా, ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. ధర్మయ్య వందన సమర్పణం గావించారు.

—కామినేని గోపాల్ నాయుడు

**ముదివర్తి:** ఉత్సాహ వంతుడైన పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బేబూరు గోపాలరెడ్డి ఆధ్వర్యంలో, డాక్టరు సి. రామచంద్రయ్యగారి అధ్యక్షతన ప్రాథమిక పాఠశాలలో సభ జరిగింది. హరిజనవాడ పాఠశాలోపాధ్యాయుడు శ్రీ లాజరస్‌గారు మాట్లాడుతూ ఈ గ్రామంలో కులమతాలను పాటించకుండా అందరిని ఒకచోట చేర్చిన గోపాలరెడ్డిని అభినందించిరి. ప్రధానోపాధ్యాయుడు శ్రీ సిహెచ్. మల్లయ్య తమ పాఠశాలలో ఈ వుత్సవం జరిపినందుకు పంచాయతీకి ధన్యవాదములు

—తరువాయి 8 వ పేజీలో


పంటల తెగుళ్లకు, చీడలకు

తక్కువఖర్చుతో అమోఘంగా పనిచేయును



నాగలి మార్కువారి మందులను వాడండి.

బి. హెచ్. సి. 5%, 10%, 50%; డి. డి. టి. 5%, 10%, 50% మరియు యింత్రీజ వగయిరాలు.

తయారుచేయువారు:-

ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్సు (ప్ర) లిమిటెడ్

సోల్ ఏజంట్లు: ఆంధ్ర బోన్‌మిల్ కంపెనీ,

స్టోన్‌హౌస్‌పేట (రేబాలవారిసందు) నెల్లూరు.

టెలిఫోన్ : 67.



For Brisk & Beauty



RAYAVARAPU SANKARIAH & SONS,

CLOTH MERCHANTS

TRUNK ROAD (Tel: 138) NELLORE.

